# త్రిసూత్రాలు

1. నీ ప్రభువు ఎవరు ? 2. నీ ధర్మం ఏది ? 3. నీ ప్రవక్త ఎవరు ?

కూర్పు :

ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్ (ర.హ)

అనువాదం :

హాఫిజ్ అబ్దుల్ గఫ్ఫార్ ఉమరి M.A.

*Published by*

**SUBAI JAMIAT AHLE HADEES, ANDHRA PRADESH**

D.No.23-1-626/3, Bibi Bazar X Road, Talab Katta,
Hyderabad-500 002. Andhra Pradesh (A.P.) India
Cell: +91 9912193013 sjmahap@gmail.com

| | | |
|---|---|---|
| Name of the Book | : | **THRI SUUTRALU** |
| M.D.B.P. Series | : | **5** |
| Compiled by | : | Mohammed Bin Abdul Wahhab (R.A.H) |
| Translated by | : | Hafiz Abdul Gaffar Oomeri (Pedana)<br>Markazul Hidaya, Bahrain. |
| Eadited and Composed by | : | Mohammed Rizwanullah Oomeri<br>Eaditor VELUGU KIRANALU<br>(Telugu Monthly) Pedana. |
| First Edition | : | August 2008 |
| 2nd Edition | : | September 2013 |
| Copies | : | 2000 |
| Publishied by | : | Subai Jamiat Ahle Hadees, Andhra Pradesh<br>D.No.23-1-626/3, Bibi Bazar X Road,<br>Talab Katta, Hyderabad-500 002.<br>Andhra Pradesh (A.P.) India<br>Cell: +91 9912193013 sjmahap@gmail.com |
| D.T.P. | : | **NIDA GRAPHICS,**<br>**Pedana.**, Ph: **9908413184** |
| Printed at | : | Al- Baseer Grphics, **Hyderabad.**<br>Cell: 9441055065 |

పుస్తకాలు లభించు అడ్రస్‌లు:

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జమీఅతె అహ్లె హదీస్**
**23-1-626/1,** బీబీ బజార్ చౌరాస్తా,
తలాబ్‌కట్ట, హైదరాబాద్
సెల్ : **9912193013, 9885507232**

**మర్కజ్ దారుల్ బిర్**
అహ్మద్ నగర్, పెడన-**521 366**
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : **08672-200003**

رقم التسجيل : ٤/٢٠٠٣
Reg No 2003/4
مركـــز دار الـــبـــر
التعلـــيمي والخـــيـــري
MARKAZ DARULBIR
AL-TALEEMI WAL-KHAIRI

التاريخ ...................... Date......................

# تقريظ

الحمد لله رب العالمين والصلاة والسلام على رسوله الكريم وعلى آله وصحبه أجمعين ،وبعد:

فإن من نعم الله عز وجل على عباده أ، أنه بين لهم سبيل الهداية بإنزال الكتب وبإرسال الرسل، وقد جاء نبينا صلى الله عليه وسلم بأكمل الشريعة وأتم الرسالة، فكان من كمال شريعته أنه ما من خير إلا قد دلنا عليه وما من شر إلا قد حذرنا منه، فالخير كل الخير الذي يهم كل إنسان هو الجواب عن الأسئلة الثلاثة يُسأل عنها في قبره، ألا وهي: من ربك ؟ وما دينك ؟ ومن نبيك ؟

قد تناول العلماء هذا الموضوع بكل شرح وبسط، ولكن الذي أجاد هذا الموضوع وأفاد به الكبار الصغار الشيخ محمد بن عبد الوهاب رحمه الله في كتابه ((الأصول الثلاثة))، وقد تُرجم هذا الكتاب إلى عدة لغات نظرا لأهميته.

وقد قام الشيخ الفاضل عبد الغفار العمري حفظه الله بنقله إلى اللغة التلغوية، وقد كان الشيخ نائب رئيس لجمعية أهل الحديث على مستوى مديرية كرشنا، ومديرا على مركز دار البر، ويعمل حاليا داعية في مركز الهداية لتوعية الجاليات بصندوق الحد الخيري في مملكة البحرين.

فعلاقته القوية بكتب السلف ومهارته على لغتين: اللغة العربية واللغة التلغوية قد مكنته من إصدار هذه الترجمة قريبة إلى النص العربي مع مراعاة أسلوب أهل اللغة، أسأل الله عز وجل أن ينفع بهذا الكتاب أهل تلغو من المسلمين وغير المسلمين آمين.

فجزى الله المؤلف والمترجم والمتبرع والمشرف على الطباعة في الدارين خيرا.

كتبه

د.سعيد أحمد العمري

الأمين العام مركز دار البر بدنه

مركز دار البر التعليمي والخيري، أحمد نغر، رقم الحي : ١٤. بدنه . ٥٢١٣٦٦ آندهرابرديش، الهند ☎ : ٢٤٨١١٧ ٠٠٩١٨٦٧٢
Markaz Darulbir, Near Abubakar Masque, Ahmed Nagar, 14th Ward, Pedana - 521366 AP India.☎ 0091 8672 248117,Cell : 9908010504

بسم الله الرحمن الرحيم

الحمد لله رب العالمين والصلوة والسلام على سيد المرسلين وعلى آله واصحابه اجمعين. اما بعد

## మనవి

పరలోక సాఫల్యం పొందాలంటే ఇహలోకంలో విశ్వాసాల పునాదులు పటిష్టంగా ఉండాలి. మన కర్మలు ఆ పునాదులపై ఆధారపడివుంటాయి. అందువలన విశ్వాసాల పటిష్టతకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా దీని పై శ్రద్ధ వహించని వారి శాతమే ఎక్కువ. అనువదించబడిన ఈపుస్తకం విశ్వాసాల పటిష్టతకు ఒక మైలురాయి.

## పాఠకులారా..

12వ శతాబ్ధము నాటికి ముస్లింల ధార్మిక జీవనశైలి చెదిరిపోయింది. ఏధర్మం మూలంగా వారికి సన్మార్గము లభించిందో ఆదే ధర్మంలో షైతాన్ తన సమూహంతో విశ్వాసాల రూపురేఖలను మార్చి ముస్లింల హృదయాలను అనాచారాల (ఇస్లాం అనుసరణాచారాలకు వ్యతిరేకంగా) కు లోబరుచుకున్నాడు. పుణ్యాత్ములను ఆరాధించటం, సమాధులను దర్శించటం(ప్రార్ధించడం), వేడు కోవటం, బలిదానాలు చేయుటం, మొక్కుతీర్చటం, లేని పక్షంలో వారి ప్రతాపానికి గురి అయ్యేభయం, తాయత్తుల మహిమలు, దైవ సందేశహరుల విలువలను అగౌరవ పర్చటం, ఇష్టానుసారంగా దిద్దుకున్న ఆచారాలను ఇస్లాం ధర్మంలో కల్పితంచేసి ప్రజలను వక్రమార్గానికి మళ్ళించటం జరిగింది.

ఈ తరుణంలో ఇస్లాం ధార్మిక వాస్తవ రూపురేఖలను వెలికి తీసి ప్రజలకు సన్మార్గం చూపించటానికి అహోరాత్రులు శ్రమించిన వ్యక్తే... **"ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్"**.

'ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్' హిజ్రి శకం 1115సంవత్సరంలో " నజ్ద్" దేశంలోని "ఉయ్యైనా" పట్టణంలో జన్మించారు. నాడు విద్యా, జ్ఞానాలకు నెలవుగా గుర్తింపు పొందిన 'బసర' నగరానికి పయనించి విద్యా విజ్ఞాలలో ప్రావీణ్యం పొందారు. ధర్మప్రచారానికి నడుం బిగించిన సందర్భములో " **ముహమ్మద్ బిన్ సఊద్** " వెన్నుతట్టి తన వంతు సహాయాన్ని అందించారు. అనతి కాలంలోనే ఈ ప్రచారం విస్తృతమై ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది.

మీ ముందు వున్న ఈ చిరు పుస్తకం "**అల్ ఉసూలు స్సలాసతి వ అదిల్లతిహా**" అనే పేరుతో అరేబియా (అరబ్బి) భాషలో లిఖించబడింది. ఈ మహోన్నత పుస్తకాన్ని ప్రపంచంలోని అన్నీ భాషల్లో అనువాదం చేసి ప్రచురించడం జరిగింది. దీని వలన ఎంతో మంది ప్రజలు 'షిర్క్' (బహుదైవరాధన), 'బిద్అత్'లను విడనాడి అల్లాహ్ సమక్షంలో పశ్చాత్తాపపడి సన్మార్గము వైపుకుమళ్ళారు. ఇదే సంకల్పముతో దీనిని తెలుగుభాషలో అనువదించటం జరిగింది. దీని లోని ముఖ్యాంశం ఏమిటంటే మరణాంతరం సమాధిలో ప్రతి మానవునికి (విశ్వాసి, అవిశ్వాసి తేడా లేకుండా) ఈ 3ప్రశ్నలు ప్రశ్నించబడతాయి.

1. **నీ ఆరాధ్య దేవుడు ఎవరు?**
2. **నీ ధర్మం ఏది?**
3. **నీ ప్రవక్త ఎవరు?**

పై ప్రశ్నలకు ఏ అల్ప విశ్వాసము కలిగియున్న వ్యక్తి కూడా జవాబు ఇవ్వగలడు. ఇందుకు సంబంధించి మనలో చోటుచేసుకున్న కలుషితమైన విశ్వాసాలను దైవగ్రంధము పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త(స) హదీసుల ఆధారంగా అసత్య, అవాస్తవ విశ్వాసాలను బహిర్గతం చేయడం జరిగింది.

అంతే కాకుండా ధర్మానికి సంబంధించి ఏ అంశమైనా సాక్ష్యాధారాలతోనే అంగీకరించాలనే గీటురాయి కల్పించబడింది. ఈ మహోన్నత పుస్తకాన్ని తెలుగుభాషలో అనువదించే భాగ్యాన్ని కల్పించిన అల్లాహ్‌కు సర్వత్రా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, అందరికి దీని ప్రయోజనం చేకూరాలని కోరుకుంటున్నాను. తద్వార ఖుర్‌ఆన్, హదీసు ప్రకారంగా మన జీవితం మెరుగు పడాలని, మరణాంతరం సమాధిలో సరైన జవాబులు ఇచ్చే భాగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

ఈ పుస్తక అనువాదానికి, ప్రచురణకు పాలు పంచుకున్న అనేకులకు అల్లాహ్
వారి పుణ్యకర్మలను అంగీకరించి ఇహపరలోకాల్లో మంచి ఫలితం
ప్రసాదించాలని ప్రార్థించుచున్నాను...
ఆమీన్.

ధార్మిక సేవలో.......................

**హాఫిజ్ అబ్దుల్ గఫ్ఫార్ ఉమ్రి,M.A.**

తెలుగు అనువాదకులు

మర్కజుల్ హిదాయ, బహ్రైన్.

3-4-2007.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంతకరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో...

# ధర్మ అవగాహనకు అవశ్యకమైన త్రిసూత్రాలు

**పాఠకులారా..**

అల్లాహ్ మీ పై కరుణించుగాక..! ఇది బాగా గుర్తుపెట్టుకో వలసిన విషయం. నాల్గు విషయాల గురించి జ్ఞానము పొందుట, అవగాహన చేసుకొనుట మనపై విధించబడి ఉన్న విధి.

మొదటి విషయం :**విద్యాభ్యాసన**

అల్లాహ్, ఆయన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు ఇస్లాం ధర్మం గురించి ఆధారాలతో అవగాహన చేసుకొనుట.

రెండవ విషయం : **ఆచరణ**

విద్యాభ్యాసనతో అవగాహన చేసుకొన్న దానిని ఆచరించుట.

మూడవ విషయం : **ఆహ్వానం, ప్రచారం**

ఇస్లాం ధర్మం వైపునకు ఇతరులను ఆహ్వానించుట.

నాలుగో విషయం : **ఓర్పు సహనం**

ధర్మ ప్రచారంలో ఎదురయ్యే ఇబ్బందులు, కష్టాలపై ఓర్పు, సహనంతో స్థిరంగా ఉండుట.

పై నాలుగు అంశాలకు ఆధారం పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా పేర్కొంటున్నాడు:

وَالْعَصْرِ. اِنَّ الْاِنْسَانَ لَفِی خُسْرٍ. اِلَّاالَّذِیْنَ آمَنُواوَعَمِلُواالصَّالِحَاتِ
وَتَوَاصَوْابِالْحَقِّ وَتَوَاصَوْابِالصَّبْرِ (سورة العصر:)

అర్థం : "కాలం సాక్షిగా..! నిస్సందేహంగా మానవుడు నష్టములోపడివున్నాడు. కాని ఎవరైతే విశ్వసించి, సత్కార్యములు చేస్తూ వుంటారో, మరియు పరస్పరం సత్యోపదేశం, సహనబోధన చేసుకుంటారో వారు తప్ప". (అల్ అస్ర్103: 1-3)

ఇమాం 'షాఫయి' (రహ్మతుల్లాహి అలైహి) ఈ పవిత్ర సూర గురించి ఇలా పేర్కొన్నారు:

لَومَااَنزَلَ اللهُ حُجَّةًعَلٰی خَلْقِهِ اِلَّاهٰذِهِ السُّورَةِ لَكَفَتْهُمْ

అర్థం : అల్లాహ్ మానవ సృష్టి పై తన వాగ్దాన ప్రకారం, ఈ ఒక్క సూరానే అవతరింపజేసి ఉంటే, అది వారి సన్మార్గమునకు సరిపోయేది.

ఇమాం 'బుఖారి' (రహ్మతుల్లాహి అలైహి) తన 'సహిహ్ బుఖారి' గ్రంథములో ఒక అధ్యాయాన్ని ఈ విధంగా ఆరంభం చేశారు.

"మాట, బాటకు ముందు జ్ఞానం'

(సంబంధిత జ్ఞానాన్ని సేకరించుట, పొందుట)

దీనికి ఆధారం అల్లాహ్ పేర్కొన్న ఈ వచనమే :

فَاعْلَمْ اَنَّهُ لَااِلٰهَ اِلَّااللهُ وَاسْتَغْفِرْلِذَنْبِكَ وَلِلْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنَاتِ
وَاللهُ يَعْلَمُ مُتَقَلَّبَكُمْ وَمَثْوَاكُمْ (سورة محمد:١٩)

అర్థం : "తెలుసుకోండి..! అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధ్యదేవుడు లేదు. మరియు మీరు మీ పాపాలకు క్షమాపణ కోరుతూవుండండి". (ముహమ్మద్ 47:19)

فَبَدَأ بِالعِلْمِ.

కనుక ఇందులో అల్లాహ్ మాట, బాటకు ముందు జ్ఞాన ప్రస్తావన చేశాడు.

**పాఠకులారా..**

అల్లాహ్ మీ పై కరుణించుగాక.. ఇది కూడా బాగా గుర్తుపెట్టుకోవలసిన విషయమే. క్రింద పేర్కొనబడే మూడు సమస్యల జ్ఞానం పొందుట, దానిని ఆచరించుట, ప్రతి ముస్లిం (స్త్రీ, పురుషుని) పై విధించబడిన విధి.

## మొదటి సమస్య:

అల్లాహ్‌యే మనల్ని సృష్టించి, ఉపాధి కల్పించాడు. మరి మాకు అనవసరంగా ఇలాగే వదిలి పెట్టలేదు. తన ప్రవక్తను (సల్లల్లాహు అలైహి వసల్లం)ను మా మార్గదర్శనం కోసం మావైపు పంపిచాడు. ఆయనకు విధేయత చూపిన వారు స్వర్గ వాసులవుతారు. ఆయన ఆజ్ఞను తిరస్కరించిన వారు నరక వాసులవుతారు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

اِنَّا اَرْسَلْنَا اِلَيْكُمْ رَسُوْلاً شَاهِدًا عَلَيْكُمْ كَمَا اَرْسَلْنَا اِلٰى فِرْعَوْنَ رَسُوْلاً . فَعَصٰى فِرْعَوْنَ الرَّسُوْلَ فَاَخَذْنَاهُ اَخْذًا وَّبِيْلاً (سورة المزمل:١٥-١٦)

అర్థం : మీ వద్దకు అలాగే ఒక ప్రవక్తను సాక్ష్యంగా చేసి పంపాము, ఎలాగైతే మేము 'ఫిరౌన్' వద్దకు ప్రవక్తను పంపాము, కాని ఫిరౌన్ ఆ ప్రవక్తను తిరస్కరించాడు. అప్పుడు మేము అతనిని కఠినంగా శిక్షించాము".

(అల్ ముజ్జమ్మిల్73:15-16)

**రెండవ సమస్య:**

అల్లాహ్‌కు తన ఆరాధనలో మరెవరినీ సాటి కల్పించడాన్ని ముమ్మాటికి సహించడు. (ప్రఖ్యాత దైవ దూతలు, ప్రవక్తలైనా సరే)

అల్లాహ్ ఇలా ప్రవచిస్తున్నాడు:

وَانَّ الْمَسَاجِدَ لِلّٰهِ فَلَا تَدْعُوا مَعَ اللّٰهِ اَحَدًا (سورة الجن :١٨)

**అర్థం : " నిస్సందేహంగా మసీదులు అల్లాహ్ కొరకే (ప్రత్యేకించబడ్డాయి). కనుక అందులో అల్లాహ్‌తో పాటు మరెవరినీ పిలవకండి".** (అల్ జిన్న్ 72:18)

**మూడవ సమస్య:**

ఎవరైతే దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను అనుసరించి విధేయత చూపుతూ, అల్లాహ్ ఏకత్వాన్ని కూడ అంగీకరిస్తారో వారికి అల్లాహ్ మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పట్ల శతృత్వం వహించే వాళ్ళతో సత్సంబంధాలు పెట్టుకొనుట ఏ మాత్రం తగని విషయం. ఒకవేళ వారు ఇహలోకపరంగా అతి సమీపబంధువులైన సరె. ఇందుకు ఆధారం అల్లాహ్ పేర్కొన్న ఈ వచనం:

لَا تَجِدُ قَوْمًا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْآخِرِ يُوَادُّوْنَ مَنْ حَادَّ اللّٰهَ وَرَسُوْلَهُ وَلَوْ كَانُوا
آبَاءَهُمْ اَوْ اَبْنَاءَهُمْ اَوْ اِخْوَانَهُمْ اَوْ عَشِيْرَتَهُمْ اُولٰئِكَ كَتَبَ فِيْ قُلُوْبِهِمُ الْاِيْمَانَ
وَاَيَّدَهُمْ بِرُوْحٍ مِّنْهُ وَيُدْخِلُهُمْ جَنَّاتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهَارُ خَالِدِيْنَ فِيْهَا
رَضِيَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوْا عَنْهُ اُولٰئِكَ حِزْبُ اللّٰهِ اَلَا اِنَّ حِزْبَ اللّٰهِ هُمُ الْمُفْلِحُوْنَ

(سورة المجادلة: ٢٢)

అర్థం : "అల్లాహ్‌ను పరలోకాన్ని విశ్వసించే వారు, అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను వ్యతిరేకించే వారిని ప్రేమించటాన్ని నీవు ఎన్నడూ చూడలేవు. ఆ వ్యతిరేకించే వారు, వారి తల్లితండ్రులైనా,వారి కుమారులైనా,వారి సోదరులైనా సరె. లేదా వారి కుటుంబీకులైన సరే.వారి హృదయాలలో అల్లాహ్ విశ్వాసాన్ని స్థిరంగా నాటాడు.తన తరపు నుండి ఒక ఆత్మను ప్రసాదించి, వారికి బలాన్నిచ్చాడు.ఆయన వారిని క్రింద సెలయేరులు ప్రవహించే స్వర్గ-వనాలలో ప్రవేశింపజేస్తాడు.ఆవనాలలో వారు శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు,వారు అల్లాహ్ పట్ల సంతుష్టి చెందారు. వారు అల్లాహ్ పక్షానికి చెందినవారు. జాగ్రత్త!అల్లాహ్ పక్షం వారే సఫలీకృతులయ్యే వారు". (అల్ ముజాదలహ్ 58:22)

## పాఠకులారా..

అల్లాహ్ మీకు సన్మార్గాన్ని అనుసరింపచేయు గాక. ఈ విషయాన్ని కూడ బాగా అర్థం చేసుకోండి. అదేమిటంటే " **హనఫీయ్యత్, మిల్లతె ఇబ్రాహీమి**" అంటే, మీరు చిత్తశుద్ధితో సంపూర్ణముగా కేవలం ఏకైక అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. ఈ కార్యాన్ని గురించే అల్లాహ్ అందరిని ఆజ్ఞాపించాడు. దీని కోసమే మానవుడిని సృష్టించాడు. అల్లాహ్ తన గ్రంథంలో పేర్కొన్నాడు:

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونَ (سورة الذاريات: ٥٦)

అర్థం : " నేను సృష్టించలేదు జిన్నాతులను, మానవులను, కాని నా ఆరాధనకు (తప్ప)". (అజ్జారియాత్ 51:56)

**يَعْبُدُونِ :** అనేపదానికి అర్థం: నా ఏకత్వాన్ని మనసార అంగీకరించండి.

అల్లాహ్ ప్రస్తావించిన ఆజ్ఞల్లో అన్నిటికంటే ప్రధానమైన, ఉన్నతమైన ఆజ్ఞ " **తౌహీద్**" అన్ని విధాల ఆరాధనలు ఏకైక అల్లాహ్ కొరకే అర్పించుటకు మారు పేరు. మరి అల్లాహ్ నిర్మూలించిన ఆజ్ఞల్లో అన్నిటికంటే ప్రధాన మైనది **"షిర్క్"** అల్లాహ్ యేతరులను మన ఆశలను, కోరికలను నెరవేర్చటానికి పిల్చేందుకు అతని భాగస్వామిగా కల్పేందుకు మారు పేరు.

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నడు:

وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوا بِهِ شَيْئًا (سورة النساء: ٣٦)

అర్థం : **"మరియు మీరందరూ అల్లాహ్‌ని ఆరాధించండి, మరి అతనితో ఎవరినీ సాటి కల్పించకండి".** (అన్నిసా 04:36)

الحمد لله رب العالمين

బిస్మిల్లా హిర్రహ్మాన్ నిర్రహీం

# ధర్మ అవగాహనకు అవశ్యకమైన త్రిసూత్రాలు

ప్రతి మానవుడికి ఏ 3సూత్రాల అవగాహన అవసరం అని ప్రశ్నించినప్పుడు మీరు ఇలా చెప్పండి:

1. ప్రతి వ్యక్తి తనప్రభువు గురించి అవగాహన పొందడం.
2. తన ధర్మం(దీన్) గురించి అవగాహన పొందడం.
3. తన ప్రవక్త అయిన ముహమ్మద్(సల్లల్లాహుఅలైహివసల్లం) గురించి అవగాహన పొందడం.

**ప్రథమ సూత్రం :**

## విశ్వప్రభువైన అల్లాహ్ గురించి అవగాహన

మీ ప్రభువు ఎవరని వివరంగా అడిగినప్పుడు చెప్పండి"నా ప్రభువు అల్లాహ్! ఆయనే తన దయ, కృషితో నన్నూ మరియు ఈ సర్వలోకాన్ని పోషిస్తున్నాడు. ఆయనే నాఆరాధ్యదేవుడు. ఆయన తప్పమరోక ఆరాధ్యదేవుడులేడు. ఆయనే విశ్వపోషకుడు. ఆయనే ఆరాధ్య దైవం ఇలా చెప్పటానికి దైవ గ్రంథంలో ఆధారం చూడండి :

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ (سورة الفاتحة: ٢)

అర్థం : "సర్వపొగడ్తలు సర్వలోకాలకు పోషకుడైనఅల్లాహ్ కొరకే".

(అల్ ఫాతిహా 01 :02)

అల్లాహ్ తప్ప లోకంలోని సర్వమూ (ప్రతి వస్తువు) సృష్టియే. నేను ఆ సృష్టిలో ఒకణ్ణి. మీరు మీ ప్రభువును ఎలా కనుగొన్నారు? దేనిద్వార కనుగొన్నారు? అని అడిగినప్పుడు "ఆయన నిదర్శపూరితమైన చిహ్నాలతో, అనేక రకమైన సృష్టితాలతో కనుగొన్నాము" అని చెప్పండి.

**ఆయన నిదర్శనాల్లో** : రాత్రి, పగలు, సూర్యుడు, చంద్రుడు మొదలైనవి.

**ఆయన సృష్టితాల్లో** : సప్తభూములు, సప్త ఆకాశాలు, ఆరెండింటి మధ్యలో ఉన్న సర్వమూ (ప్రతీది) కూడ.

**అల్లాహ్ చిహ్నాల గురించి ఆధారాలు :**

అల్లాహ్ తన పవిత్ర ఖుర్ఆన్ గ్రంథంలోఇలా తెలుపుతున్నాడు:

وَمِنْ آيَاتِهِ اللَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ وَالْقَمَرُ لاَ تَسْجُدُوا لِلشَّمْسِ وَلاَ لِلْقَمَرِ
وَاسْجُدُوا لِلّٰهِ الَّذِي خَلَقَهُنَّ إِنْ كُنْتُمْ إِيَّاهُ تَعْبُدُونَ (سورة حمٓ سجدة:٣٧)

అర్థం : రాత్రి, పగలు, సూర్యుడు, చంద్రుడు,అయన (అల్లాహ్) చిహ్నాల్లోనివే, మీరు సూర్యునికి, చంద్రునికి ఆరాధించకండి(సాష్టాంగం చేయకండి). మీరు ఆరాధించేవారైతే వాటిని సృష్టించిన అల్లాహ్‌ను అరాధించండి (సాష్టాంగం చేయండి). (ఫుస్సిలత్ 41:37)

అల్లాహ్ తన సృష్టి గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

إِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَالأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ
يُغْشِ اللَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا وَّالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ مُسَخَّرَاتٍ بِأَمْرِهِ أَلاَ لَهُ
الْخَلْقُ وَالأَمْرُ تَبَارَكَ اللّٰهُ رَبُّ الْعَالَمِينَ (سورة الاعراف: ٥٤)

అర్థం :వాస్తవానికి మీ ప్రభువు అల్లాహ్‌యే. ఆయనే భూమ్యాకాశాలను ఆరు రోజులలో

సృష్టించాడు తదనంతరం తన సింహాసనం (అర్ష్)ను అదిష్టించాడు. ఆయనే రాత్రిని పగలుపై కప్పుతున్నాడు, మళ్ళీ పగలుని రాత్రి వెంట పరుగులు తీయిస్తున్నాడు. ఆయనే సూర్యుణ్ణి, చంద్రుణ్ణి మరియు నక్షత్రాలను సృష్టించాడు. అన్ని ఆయన ఆజ్ఞకే లోబడి ఉన్నాయి. గుర్తుంచుకొండి. సృష్టించడం, ఆజ్ఞాపించడం ఆయనకే చెల్లుతుంది. శుభాలుకలవాడు అల్లాహ్‌యే, ఆయనే సర్వలోకాలకు ప్రభువు". (అల్ ఆరాఫ్ 7: 54)

సర్వలోకానికి పోషకుడైన ఆయనే (అల్లాహ్) ఆరాధనకు అర్హుడని దైవ గ్రంధం ఖుర్‌ఆన్‌లో ఇలా చెప్పబడింది:

يَاأَيُّهَاالنَّاسُ اعْبُدُوا رَبَّكُمُ الَّذِىْ خَلَقَكُمْ وَالَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ . الَّذِىْ جَعَلَ لَكُمُ الْأَرْضَ فِرَاشًاوَالسَّمَآءَ بِنَاءً وَأَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَأَخْرَجَ بِهِ مِنَ الثَّمَرَاتِ رِزْقًا لَّكُمْ فَلَا تَجْعَلُوا لِلّٰهِ أَنْدَادًا وَّأَنْتُمْ تَعْلَمُوْنَ (سورة البقرة: ٢١-٢٢)

అర్థం : ఓమానవులారా..! మీరు ఆ (సత్య) ప్రభువునే ఆరాధించండి ఎవరైతే మిమ్మల్నీ, మీకంటే ముందు మీ పూర్వికుల్ని సృష్టించాడో, దాని ఫలితంగా బహుశ మీరు నరకాగ్ని నుండి విముక్తి పొందగలరు. ఆయనే మీ కొరకు భూమిని పాన్పుగా, ఆకాశాన్ని కప్పుగా చేశాడు. మరియు పైనుండి వర్షాన్ని కురిపించాడు. దాని ద్వారా రకరకాల పండ్లను సృష్టించాడు. వాటిని మీ కొరకు ఆహారంగా ప్రసాదించాడు. ఈ విషయాన్ని గ్రహిస్తూకూడ మీరు (ఇతరులను) అల్లాహ్‌కు సహవర్తిత్వం కల్పించకండి".

(అల్ బఖర 2:21-22)

ఇమామ్ ఇబ్నె కసీర్ (ర.హ) ఈ వచనానికి తాత్పర్యం ఇలా తెలిపారు:

اَلْخَالِقُ لِهٰذِهِ الأشْيَاءَ هُوَالْمُسْتَحِقُّ لِلْعِبَادَةِ (تفسیرابن کثیر: ا:۵۷طبع مصر)

అర్థం : పైన పేర్కొన్న వాటిని సృష్టించినవాడే అన్ని రకాల పూజలకు అసలైన అర్హుడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

గమనిక : అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం చేయవలసిన ఆరాధనల పేర్లను ముందుగా అరబివ్యాఖ్యాలతోనే పేర్కొని తరువాత క్లుప్తంగా దాని వివరణ ఇవ్వటం జరిగంది. క్రింది వాటిని గమనిచండి.

## అరబి నామాలు

| | | |
|---|---|---|
| ఇస్లాం | ఈమాన్ | ఇహ్సాన్ |
| దుఆ | ఖౌఫ్ | ఉమ్మీద్ వ రజా |
| తవక్కుల్ | రఘ్బత్ | రహ్బత్ |
| ఖుషూ | ఖషియత్ | రుజూ |
| ఇస్తిఆనత్ | ఇస్తిఆజహ్ | ఇస్తిఘాసహ్ |
| జబహ్ | ఖుర్బాని | నజర్ వ మిన్నత్ మొదలైనవి. |

పై ఆరాధనలన్నీ కేవలం అల్లాహ్‌కే పరిమితం. వీటి గురించి దైవ గ్రంథం ఖుర్ఆన్ లోని ఈ ఆయత్‌లో ప్రస్తావన జరిగింది:

وَانَّ الْمَسَاجِدَ لِلّٰهِ فَلاَ تَدْعُوا مَعَ اللّٰهِ اَحَدًا (سورة الجن :١٨)

అర్థం : నిస్సందేహంగా మసీదులు అల్లాహ్ (ప్రార్థన) కొరకే ఉన్నాయి. అందులో అల్లాహ్‌తో పాటు మరెవరినీ పిలవకండి. (అల్ జిన్న్ 72:18)

పైన పేర్కొన్న ఆరాధనలను ఎవరైన అల్లాహ్ కొరకు కాకుండా మరెవరి కొరకైన చేస్తే అతను ముష్రిక్, మరియు అవిశ్వాసి అవుతాడు. దీనికై పవిత్ర గ్రంధం ఖుర్ఆన్‌లో ఈ ఆయత్‌ని గమనించండి :

وَمَن يَّدْعُ مَعَ اللهِ اِلٰهًا آخَرَ لَا بُرْهَانَ لَهُ بِهِ فَاِنَّمَا حِسَابُهُ
عِنْدَ رَبِّهِ اِنَّهُ لَا يُفْلِحُ الْكَافِرُوْنَ (سورة المؤمنون :١١٧)

అర్థం : ఎవరైన అల్లాహ్‌తో పాటు వేరే దైవాన్ని పిలిస్తే(అప్పటికి)అతని వద్ద అలా పిలవటానికి ఎటువంటి ప్రమాణికం (సూచిక) లేదు. అలాంటి వ్యక్తి లెక్క అల్లాహ్‌పై ఉన్నది. నిస్సందేహంగా అవిశ్వాసులు ఎన్నడూ సాఫల్యం పొందలేరు". (అల్ మొమినూన్ 23:117)

గమనిక :

పైన పేర్కొనబడిన అరబి నామాలను వివరిస్తూ, అవన్నీ ఆరాధనలకు చెందుతాయని చెప్పటానికి తగు ఆధారములు ఖుర్ఆన్ గ్రంధము, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సున్నత్‌ల నుండి పేర్కొనడం జరిగింది గమనించండి.

## దుఆ (ప్రార్థన): అన్ని రకాల వేడుకోలు, మొరలు

మన అవసరాలను తీర్చుటకు సృష్టికర్తయిన అల్లాహ్‌నే వేడుకుంటాము. కాబట్టి అది (మొరపెట్టుకునే) ఆరాధన. 'దుఆ'యే అరాధన అని చెప్పటానికి దైవ ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) హదీసులో దీని గురించి ఇలా ప్రస్తావించడం జరిగింది. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ఉపదేశించారు:

اَلدُّعَاءُ مُخُّ الْعِبَادَةِ . (ترمذی)

అర్థం : " దుఆయే ఆరాధనలోని అసలైన పౌష్టికం". (తిర్మిజి)

దీనికై దైవ గ్రంథము పవిత్ర ఖుర్ఆన్ లో ఈ విధముగా ప్రస్తావించడం జరిగింది:

وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ إِنَّ الَّذِينَ يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِي
سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ (سورة المؤمن:٦٠)

అర్థం: "మీ ప్రభువు ఆజ్ఞాపిస్తున్నాడు – నన్ను పిలవండి. నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. ఎవరైన అహంకారంతో నా ఆరాధనను తిరస్కరిస్తే వారు తప్పకుండా హీనులై నరకములో ప్రవేశిస్తారు". (అల్ మొమిన్ 40:60)

**'ఖౌఫ్ : భయ భీతి**

కేవలం అల్లాహ్ పట్ల భయభీతి కలిగివుండాలి తప్ప ఇతరుల భయభీతి మనసులో వుంచకూడదు. కేవలం అల్లాహ్‌కు మాత్రమే భయపడాలి. అల్లాహ్ భయభీతి (అల్లాహ్‌కు భయపడటం) కూడ ఆరాధనే. పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

فَلَا تَخَافُوهُمْ وَخَافُونِ إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ (سورة آل عمران:١٧٥)

అర్థం : "మీరు మానవులకు భయపడకండి.మీరు విశ్వాసులైతే నాకు మాత్రమే భయపడండి". (ఆలి ఇమ్రాన్ 03:175)

**ఉమ్మీద్ - వ - రజా : ఆశా, భీతి**

దాసుడు అల్లాహ్ పట్ల విశ్వాసుడై ఆయనపై ఆశలు పెట్టుకుంటాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

فَمَنْ كَانَ يَرْجُولِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ
بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا (سورة الكهف:١١٠)

అర్థం : "ఎవరైన తన ప్రభువుతో కలవాలని ఆశిస్తున్నప్పుడు అతను సత్కార్యాలు చెయ్యాలి, మరియు ఆరాధనల్లో తన ప్రభువుకు సాటి కల్పించకూడదు. (అల్ కహఫ్18:115)

## తవక్కుల్ : అల్లాహ్‌పై నమ్మకం

నమ్మకం అంటే ఏదైన కార్యం జరగాలని ఆయన (అల్లాహ్) పైనే నమ్మకం, భారం మోపుతారు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

وَعَلَى اللهِ فَتَوَكَّلُوا اِنْ كُنْتُمْ مُؤْمِنِيْنَ (سورة المائدة:٢٣)

అర్థం : " మరియు అల్లాహ్ పైనే నమ్మకం పెట్టండి. మీరు విశ్వాసులైనట్లైతే".

(అల్ మాయిదా5:23)

దైవ గ్రంధములో మరో చోట ఇలా తెల్పబడింది:

وَمَن يَّتَوَكَّلْ عَلَى اللهِ فَهُوَ حَسْبُهُ (سورة الطلاق:٣)

అర్థం : "ఎవరైతే అల్లాహ్‌ను నమ్ముకుంటారో వారి కొరకు అల్లాహ్‌యేచాలు".

(అత్తలాఖ్65:3)

## రగ్బత్, రహ్బత్ ఖుషూ( : ఆయన వైపే మరలుతూ భయపడాలి

అంటే ఆశ, భయభీతితోను, వినమ్రతతోనూ ఆయన వైపే మరలుతారు. ఇదీ ఆరాధనే. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా ప్రస్తావిస్తున్నాడు:

اِنَّهُمْ كَانُوا يُسَارِعُونَ فِيْ الْخَيْرَاتِ وَيَدْعُونَنَا رَغَبًا وَّرَهَبًا
وَكَانُوا لَنَا خٰشِعِيْنَ (سورة الأنبياء:٩٠)

అర్థం : "వారు పుణ్యకార్యాల్లో పోటీపడేవారు మరియు నన్ను భయభీతితో వేడుకునేవారు. మరియు నా ముందు శిరస్సు వంచి విధేయులై ఉంటారు".

(అల్ అంబియా21:90)

## ఖషీయత్ : భయ భక్తులు కలిగి వుండటం

ఎవరైన దౌర్జన్యం చేసినప్పుడు భయపడతాం. కాని అటువంటి సందర్భాల్లో

కూడ అల్లాహ్‌కు మాత్రమే భయపడాలి. ఇదీ ఒక ఆరాధనే. అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్ లో ఇలా ప్రస్తావించాడు:

فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِي (سورۃالبقرۃ: ۱۵۰)

అర్థం: "మీరు వారితో భయపడకండి, నా తోనే భయపడండి".

(అల్ బఖర2:150)

## ఇనాబత్, రుజు : మరలటం

తప్పు జరిగిన ప్రతిసారి అల్లాహ్ వైపు మరలాలి. ఇదీ ఒక ఆరాధనే. దీని కై పవిత్ర ఖుర్‌ఆన్ లో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు:

وَاَنِيبُوا اِلٰى رَبِّكُمْ وَاَسْلِمُوا لَهُ (سورۃالزمر: ۵۴)

అర్థం : " మీరు మీ ప్రభువు వైపునకుమరలండి. మరియు విధేయులవ్వండి".

(అజ్జుమర్39:54)

## ఇస్తిఆనత్ : సహాయం కొరకు అర్థించుట

సర్వశక్తులు కలవాడైన అల్లాహ్ నుండి సహాయం కోరాలి. ఇదికూడ ఒక ఆరాధన. పవిత్ర గ్రంధం ఖుర్‌ఆన్ లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ (سورۃالفاتحۃ: ۵)

అర్థం : "మేము నిన్నే ఆరాధిస్తున్నాము, మరియు నీతోనే సహాయాన్ని కోరుతున్నాము". (అల్ ఫాతిహా01:05)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హదీసులో కూడ ప్రత్యేకించి దీని గురించి చెప్పబడింది.

اِذَا اسْتَعَنْتَ فَاسْتَعِنْ بِاللّٰهِ (ترمذی۔حسن صحیح)

అర్థం : "మీరు సహాయం కోరాలనుకున్నప్పుడు అల్లాహ్ సహాయాన్నే అర్థించండి".

(తిర్మిజి, హసన్ సహీహ్)

## ఇస్తిఆజాహ్ : శరణం, ఆశ్రయం కోరుట

పరిపూర్ణంగా ఆశ్రయమిచ్చే అల్లాహ్‌ను ఆశ్రయాన్నే కోరాలి. ఇదీ ఒక ఆరాధనే. పవిత్ర గ్రంధం ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

قُلْ اَعُوْذُبِرَبِّ النَّاسِ .مَلِکِ النَّاسِ (سورة الناس: ١ - ٢)

అర్థం : "నేను మానవుల ప్రభువుతో, శరణు కోరుతున్నాను. మానవుల చక్రవర్తి (అల్లాహ్) తో (శరణు కోరుతున్నాను)". (అన్నాస్114:1-2)

## ఇస్తిగాస : నిర్బంధత్వంలో అల్లాహ్ సహాయాన్ని అర్థించుట

ఇదీ ఒక ఆరాధనే. అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా సెలవిస్తున్నాడు:

﴿اِذْ تَسْتَغِيْثُوْنَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ﴾ (سورة الانفال: ٩)

అర్థం : "ఆ సందర్భాన్ని తలచుకొండి అప్పుడు మీరు మీ ప్రభువును మొరపెడుతూ వేడుకున్నారు అప్పుడు ఆయన మీ బాధను విన్నాడు (మీమొరను ఆలాకించాడు)".

(అల్ అన్ఫాల్ 08:09)

## జిబాహ్, ఖుర్బాని : సమర్పణ, బలిదానం

ఇదికూడ అల్లాహ్ కొరకే చేయాలి. అల్లాహ్ పవిత్ర గ్రంధం ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

قُلْ اِنَّ صَلاَتِیْ وَنُسُکِیْ وَمَحْیَایَ وَمَمَاتِیْ لِلّٰہِ رَبِّ الْعَالَمِیْنَ - لاَ شَرِیْکَ لَهُ
وَبِذٰلِکَ اُمِرْتُ وَاَنَااَوَّلُ الْمُسْلِمِیْنَ (سورة الانعام: ١٦٢-١٦٣)

అర్థం : "చెప్పండి నా నమాజు, నా అన్ని విధాల ఆచరణలు, నా జీవనం, నా మరణం అన్ని సర్వలోకాలకు ప్రభువు అయిన అల్లాహ్ కొరకే. ఆయనకు ఎవరు సాటిలేరు. ఈ ఆదేశమే నాకు ఇవ్వబడింది. మరియు అందరి కంటే ముందు (ఈ ఆదేశమునకు) విధేయుణ్ని నేనే ".

(అల్ అన్ఆమ్ 06:162-163)

దీనిగురించి ప్రవక్త (సల్లల్లాహుఅలైహి వసల్లం) హదీస్‌లో ఇలా ప్రస్తావించారు:

لَعَنَ اللّٰهُ مَنْ ذَبَحَ لِغَيْرِ اللّٰهِ (مسلم)

అర్థం : "ఎవరైన అల్లాహ్‌కు తప్ప మరే ఇతర ఆరాధ్యదేవుళ్ళ (ప్రవక్త, వలి, పీర్, ముర్షద్, బాబా, సమాధిలోని వాడు) సన్నిధి కోరాలని దేనినైనా బలిస్తే, అతని పై అల్లాహ్ శాపం కలుగుతుంది. (ముస్లిం)

## నజర్ : మొక్కుబడి

ఇది కూడ అల్లాహ్ కోసమే చేయాలి. ఇది కూడా ఒక ఆరాధనే. దీని గురించి ఖుర్ఆన్ గ్రంధములో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

يُوْفُوْنَ بِالنَّذْرِ وَيَخَافُوْنَ يَوْمًا كَانَ شَرُّهُ مُسْتَطِيْرًا ﴿ (سورة الدهر:٧)

అర్థం : " వారెవరంటే సంకల్పించిన మొక్కుని (ఆచరించి)చేసి చూపిస్తారు. మరియు ఆ రోజు (ప్రళయదినం)గురించి భయపడతారు. దాని విపత్తు నలుమూలల్లో విస్తరించి ఉంటుంది". (అద్దహర్ 76:7)

رَبِّ زِدْنِى عِلْمًا

## ద్వితీయ సూత్రం:

### ఇస్లాం ధర్మాన్ని ఆధారాలతో తెలుసుకోవడం తప్పని సరి

అల్లాహ్ ఏకత్వాన్ని సహృదయముతో అంగీకరిస్తూ తమకు తాము అల్లాహ్ కు విధేయులుగా సమర్పించుకోవాలి. ఆయన ఆదేశాలకు అణుగుణంగా విధేయతపాటిస్తూ అనుసరించాలి.ఆయనతో పాటు మరెవ్వరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాటి కల్పించకూడదు. ఇదే సత్య ధర్మం (దీన్).

### ధర్మంలో 3 స్థానాలున్నాయి:

1. **మొదటి స్థానం : ఇస్లాం**
2. **రెండవ స్థానం : ఈమాన్**
3. **మూడవ స్థానం : ఇహ్సాన్**

ఈ మూడింటిలోనూ ప్రతి దానికి కొన్ని మూలాలున్నాయి.

**మొదటిస్థానం:**

### ఇస్లాం - దీనికి 5 మూలాలున్నాయి.

1. అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధ్యదేవుడు లేడని, (తౌహీద్) ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)ఆయన సత్య ప్రవక్త అని సాక్షమివ్వటం.
2. నమాజు స్థాపించటం.
3. జకాత్ (ధర్మ దానం)ఇవ్వటం.
4. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉండటం.
5. హజ్ (కాబా గృహ దర్శనం)చేయటం.

పై పేర్కొనబడిన **"ఇస్లాంకు గల 5 మూలాల"** గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా ప్రస్తావించబడింది:

**1. తౌహీద్ : అల్లాహ్ ఏకత్వానికి సాక్షమివ్వటం**

అల్లాహ్‌యే ఏకైక ఆరాధ్యదేవుడు. ఆయనకు సాటి ఎవరూలేరు అని నమ్మి, ఉచ్ఛరించడం. పవిత్ర గ్రంధం ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

شَهِدَ اللّٰهُ اَنَّهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ وَالْمَلٰئِكَةُ وَاُولُوا الْعِلْمِ قَائِمًا بِالْقِسْطِ
لَآ اِلٰهَ اِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ (سورة آل عمران:١٨)

అర్థం : "అల్లాహ్‌యే స్వయంగా సాక్ష్యం ఇస్తున్నాడు, ఆయన తప్ప ఎవరూ ఆరాధనకు అర్హులు కారు. (ఈ) సాక్ష్యమే దైవ దూతలందరూ, విజ్ఞాన వంతులందరూ కూడ ఇచ్చారు. ఆయనే (అల్లాహ్) న్యాయాన్ని స్థాపించాడు. అయన తప్ప(ఆరాధ్య) దేవుడెవ్వరూ లేరు. (ఆయన) గొప్ప వివేకవంతుడు".

(ఆలి ఇమ్రాన్03:18)

తౌహీద్ గురించి సాక్ష్యం అంటే అల్లాహ్ తప్ప మరెవరూ నిజమైన ఆరాధ్యదేవుడు లేడు. 'లాఇలాహ ఇల్లల్లాహ్' వాక్యపరంగా కలిగివున్న అర్థం ఏమిటంటే, 'లాఇలాహ' ఏ దేవుడు లేడని, "అల్లాహ్ తప్ప మరిదేనిని ఆరాధించిన, పూజించిన నిరాకరించ బడుతుందనే అర్థం కలిగివుంది". మరి ' ఇల్లల్లాహ్' కేవలం ఏకైక అల్లాహ్ కొరకే సమస్త ఆరాధనలు ఉన్నాయనే అర్థం కల్గియుంది. ఆయన సామ్రాజ్యంలో, ఎలాగైతే ఎవరూ భాగస్వాములు లేరో, అలాగే ఆయన ఆరాధనల్లో ఆయనకు ఎవరూ సాటిలేరు.

దీని గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా ప్రస్తావిస్తున్నాడు:

﴿وَاِذْقَالَ اِبْرَاهِيْمُ لِاَبِيْهِ وَقَوْمِهِ اِنَّنِى بَرَاءٌ مِمَّاتَعْبُدُوْنَ . اِلَّاالَّذِى فَطَرَنِى فَاِنَّهُ سَيَهْدِيْنَ .
وَجَعَلَهَا كَلِمَةً بَاقِيَةً فِى عَقِبِهِ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ﴾ (سورة الزخرف : ۲۶، ۲۷، ۲۸)

అర్థం : ప్రవక్త ఇబ్రాహీం(అలైహిస్సలాం)తన తండ్రితో, తమ జాతి వారితో చెప్పిన సందర్భాన్ని గుర్తించండి. మీరు దేని నైతేఆరాధిస్తున్నారో, దానితో నాకు ఎటువంటి సంబంధము లేదు.నా బంధం కేవలం ఆ సర్వం తోనే ఉంది ఎవరైతే నన్ను సృష్టించాడో,అయనే నాకు సన్మార్గాన్ని సూచిస్తాడు. మరియు ఇబ్రాహీం ఇదే వాక్యాన్ని తన తరువాత తన సంతానంలో వదిలి వెళ్ళారు. ఎందుకంటే వారు అతని వైపే మరలాలని". (అజ్జుఖ్రుఫ్43:26-28)

మరొక చోట ఖుర్ఆన్ గ్రంధములోఇలా ప్రస్తావించబడింది.

﴿قُلْ يَا اَهْلَ الْكِتَابِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَاوَبَيْنَكُمْ اَلَّا نَعْبُدَ اِلَّا اللهَ
وَلَانُشْرِكَ بِهِ شَيْئًاوَّلَا يَتَّخِذَبَعْضُنَا بَعْضًا اَرْبَابًامِّنْ دُوْنِ اللهِ فَاِنْ تَوَلَّوْا فَقُوْلُوا
اشْهَدُوا بِاَنَّامُسْلِمُوْنَ﴾ (سورة آل عمران : ۶۴)

అర్థం : "మీరు ప్రకటించండి. ఓ గ్రంధ ప్రజల్లారా.! తరలిరండి. ఈ వాక్యము వైపునకు ఏదైతే మీకు మాకు మధ్య సమానంగా వుందో అదేమిటంటే, "మేము అల్లాహ్‌ను తప్పమరెవ్వరిని ఆరాధించము". ఆయనతో ఎవరిని సాటికల్పించము.మరియు మాలోఎవరూ అల్లాహ్‌ని తప్ప మరెవరిని ప్రభువుగా భావించరు.(ఈ పిలుపునకు)అంగీకరించకుండా ముఖాన్ని చాటివేస్తే, (నిర్మొహమాటంగా) చెప్పండి మీరు సాక్షిగా ఉండండి. మేము విధేయులం, (అంటే మేం ఎప్పటికీ అల్లాహ్‌ని ఆరాధించేవారులం, విధేయత చూపేవారులం). (ఆలి ఇమ్రాన్03:64)

**దైవ సందేశర్శునికి సాక్ష్యం :**

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) దైవ ప్రవక్త అని సాక్షమివ్వాలి. అందుకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿لَقَدْجَآءَ كُمْ رَسُولٌ مِّنْ اَنْفُسِكُمْ عَزِيزٌ عَلَيْهِ مَاعَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُمْ بَالْمُؤْمِنِيْنَ رَؤُفٌ رَّحِيْمٌ﴾(سورة التوبة: ١٢٨)

అర్థం : "నిస్సందేహంగా..! మీవద్దకు ఒక ప్రవక్త వచ్చాడు అతను మీలోనివాడే, మీరు నష్టానికి గురి కావటం అతను భరించలేడు, మీరు మోక్షం పొందాలని తపిస్తుంటాడు విశ్వాసుల పట్ల అతను చాలా దయగలవాడు, కృపాశీలుడు".

(అత్తౌబ 9:128)

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రవక్త అని సాక్ష్యం ఇవ్వటం అంటే ఆయన ఇచ్చిన ఆదేశాలను సంపూర్ణంగా పాటించటం. ఆయన దేనినైతే తెలియచేశారో దానిని సత్యం అని అంగీకరించాలి. దేని గురించైతే నిరాకరించారో దానికి పూర్తిగా కట్టుబడి వుండాలి. అల్లాహ్ ఆరాధన కేవలం ప్రవక్త (స) అడుగు జాడల్లోనే ఆచరించాలి.

**నమాజ్, జకాత్, తౌహీద్** మూడింటికి సంబంధించి అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

وَمَااُمِرُوْا اِلَّا لِيَعْبُدُاللهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ حُنَفَاءَ وَيُقِيْمُواالصَّلاَةَ وَيُؤْتُوا الزَّكَاةَ وَذٰلِكَ دِيْنُ الْقَيِّمَةِ (سورة البينة:٥)

అర్థం : "వాస్తవంగా వారికి ఇచ్చివున్న ఆదేశం ఏమిటంటే, తమ ధర్మాన్ని అల్లాహ్ కోసమే ప్రత్యేకిస్తూ, ఏకాగ్రతతో అల్లాహ్‌నే ఆరాధించాలి. మరియు నమాజు స్థాపించాలి. జకాత్ (ధర్మదానం) ఇవ్వాలి. ఇదే పటిష్ఠమైన ధర్మం".

(అల్ బయ్యిన 98:05)

పవిత్ర రమజాన్ మాసములో ఉపవాసాలు పాఠించమని అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

﴿يَاأَيُّهَاالَّذِيْنَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ﴾(سورة البقرة: ١٨٣)

అర్థం : "ఓ విశ్వాసులారా.! మీ పై ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయి, ఎలాగైతే మీపూర్వికులపై విధిగా పరిగణించబడ్డాయో, తత్ఫలితంగా మీలో దైవభీతి పెంపొందవచ్చు". (అల్ బఖర 2:183)

కాబా గృహాన్ని సందర్శించమని అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿فِيْهِ آيَاتٌ بَيِّنَاتٌ مَّقَامُ اِبْرَاهِيْمَ وَمَنْ دَخَلَهُ كَانَ آمِنًا وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ اِلَيْهِ سَبِيْلاً وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنِ الْعَالَمِيْنَ﴾ (آل عمران: ٩٧)

అర్థం : "ప్రజల పై అల్లాహ్ హక్కు ఏమిటంటే స్థోమతగలవారు ఆయన గృహాన్ని విధిగా దర్శించాలి (హజ్‌యాత్రచేయాలి). ఎవరైన ఈఆదేశాన్ని నిరాకరిస్తే అతను తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే అల్లాహ్ సమస్త లోక ప్రజలకు అతీతుడు. (అంటే అల్లాహ్‌కు సమస్తలోక ప్రజల అవసరం ఎంత మాత్రం లేదని స్పష్టంగా తెలుసుకోవటం). (ఆలి ఇమ్రాన్ 03 :97)

**రెండవ స్థానం :**

## ఈమాన్

దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ఉపదేశించారు:

"ఈమాన్ (విశ్వాసం) కు సంబంధించి డెబ్భైకుపైగా స్థానాలున్నాయి. అందులో ఉన్నత స్థానం "లాఇలాహ ఇల్లల్లాహ్" (అల్లాహ్ తప్ప మరెవ్వరూ నిజమైన ఆరాధ్యదేవుడు లేడు) అని సాక్ష్యం పలకటం. అన్నిటి కంటే అల్ప స్థానం దారి నుండి హాని కల్గించే వస్తువు (ముళ్ళు వంటివి)ను దూరం చేయడం.సిగ్గు, వ్రీడ, శీలం కూడ విశ్వాసానికి సంబంధించిన విషయాలే". (సహీహ్ ముస్లిం).

## ఈమాన్ కు 6కోణాలున్నాయి

1. అల్లాహ్‌ను విశ్వసించుట.
2. అల్లాహ్ దూతలను విశ్వసించుట.
3. అల్లాహ్ గ్రంధాలను విశ్వసించుట.
4. అల్లాహ్ ప్రవక్తలను విశ్వసించుట.
5. ప్రళయ దినాన్ని విశ్వసించుట.
6. విధి వ్రాత చెడైన, మంచిదైన దానిని విశ్వసించుట.

**ఈమాన్ (విశ్వాసం)కు గల 6 కోణాలకు ఆధారాలు :**

పైన పేర్కొనబడిన ఆరింటిలో ఐదు గురించి దైవగ్రంధం పవిత్ర పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా ప్రస్తావించబడింది:

﴿لَيۡسَ الۡبِرَّ اَنۡ تُوَلُّوۡا وُجُوۡهَكُمۡ قِبَلَ الۡمَشۡرِقِ وَالۡمَغۡرِبِ وَلٰكِنَّ الۡبِرَّ مَنۡ اٰمَنَ بِاللّٰهِ

وَالْيَوْمِ الْآخِرِ وَالْمَلَائِكَةِ وَالْكِتَابِ وَالنَّبِيِّينَ﴾(سورة البقرة:۱۷۷)

అర్థం : "మీరు మీ ముఖాలను తూర్పు వైపునకు గాను, పడమర వైపునకు గాను చేసుకొనుట పుణ్యంకాదు. అసలు పుణ్యం ఏమిటంటే మానవుడు అల్లాహ్‌ను,తుది దినమును, దైవ దూతలను, మరియు అల్లాహ్ అవతరింప జేసిన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను విశ్వసించాలి".

(అల్ బఖర 2 :177)

6వ కోణం విధి వ్రాత (మంచి, చెడు) గురించి పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్‌లో ఇలా పేర్కొనబడింది:

﴿إِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنَاهُ بِقَدَرٍ﴾(سورة القمر: ۴۹)

అర్థం : "మేము ప్రతి దానిని (వస్తువును) ఒక నిర్ధిష్ఠ ప్రామాణికంలో సృష్టించాము". (అల్ ఖమర్ 54:49)



వార్తలు - విశ్లేషణలు
ధార్మిక సందేహాలు - సమాధానాలు
చదవండి - చదివించండి
సామాజిక, ధార్మిక మాస పత్రిక.

**తెలుగు కిరణాలు**
తెలుగు మాసపత్రిక

**MARKAZ DARULBIR**
Ahmad Nagar, Pedana- 521366
08672-200003

**మూడవ స్థానం :**

## ఇహ్సాన్ : ఉత్తమం

'ఇహ్సాన్'కు సంబంధించి ఒకే ఒక మూలం ఉంది. అది మీరు అల్లాహ్‌ను అభిమానంతో, భయభక్తితో, ఆయన వైపు ఏకాగ్రతతో,మరలుతూ ప్రార్థించాలి. మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను చూస్తున్నట్లు ఆరాధించాలి. మనము చూడలేక పోయినా ఆయన మమ్మల్ని చూస్తునే ఉన్నాడని గ్రహించాలి.

**'ఇహ్సాన్'కు సంబంధించిన ఆధారాలు :**

'ఇహ్సాన్' గురించి పవిత్ర గ్రంధం ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా పేర్కొంటున్నాడు:

إِنَّ اللهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَالَّذِيْنَ هُمْ مُحْسِنُوْنَ﴾(سورة النحل:١٢٨)

అర్థం : **"నిస్సందేహంగా అల్లాహ్ భయభక్తిగల వారితోనూ, తమ ప్రార్థనలను ఉత్తమంగా ఆచరించే వారితోనూ వున్నాడు".** (అన్నహ్ల 16:128)

﴿وَتَوَكَّلْ عَلَى الْعَزِيْزِالرَّحِيْمِ .الَّذِىْ يَرَاكَ حِيْنَ تَقُوْمُ. وَتَقَلُّبَكَ فِى السَّاجِدِيْنَ . اِنَّهُ هُوَالسَّمِيْعُ الْعَلِيْمُ ﴾(سورة الشعراء:٢١٧ - ٢٢٠)

అర్థం : **"మరియు మీరు ఆసర్వశక్తి సంపన్నుడు, అనంతకరుణా మయుడు అయిన(అల్లాహ్)పై నమ్మకం పెట్టండి,అతను మిమ్మల్ని నిలబడుతున్న సందర్భంలో చూస్తున్నాడు. మరియు సాష్టాంగము చేస్తున్న వారిలో మీ కదిలికలను పసిగడుతున్నాడు. అతను అన్నీ వినేవాడునూ, మరియు తెలిసినవాడును".** (అష్షుఅరా 26: 217-220).

మరో చోట ఇలా పేర్కొన్నాడు:

﴿وَمَاتَكُونُ فِى شَأنِ وَمَاتَتْلُومِنْهُ مِنْ قُرآنِ وَ لاتَعْمَلُونَ مِنْ عَمَلٍ اِلاَّ كُنَّاعَلَيْكُمْ شُهُودًا اِذْتُفِضُونَ فِيْهِ﴾ (سورة يونس: ٦١)

అర్థం : " ఓ ప్రవక్త..! మీరు ఏ పరిస్థితిలో ఉన్ననూ, ఖుర్‌ఆన్‌గ్రంథములో ఏది చదివి వినిపిస్తున్ననూ, ఎల్లవేళల్లోను మేము మిముల్ని చూస్తూనే ఉంటున్నాము". (యూనుస్ 10:61)

## పై మూడింటికి సున్నత్ ఆధారాలు:

ధర్మంలో పై మూడు స్థానాలు ఉన్నాయని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి ప్రముఖ, ప్రఖ్యాత హదీసు 'హదీసె జిబ్రయీల్'ను గమనించండి:

" عن عمربن الخطاب رضى الله عنه قال: بينمانحن جلوس عندالنبى ﷺ اذطلع علينا رجلٌ شديدُ بياض الثياب، شديدسوادالشعر، لايُرى عليه أثر السفر، ولايعرفه مناّاحدٌ. فجلس الى ﷺ فأسندر كبتيه اِلى ركبتيه ووضع كفيه على فخذيه وقال: يامحمد، أخبرنى عن الاِسلام، فقال: أن تشهدأن لااِله اِلاالله وأن محمدًارسول الله، وتقيم الصلوة، وتؤتى الزكاة، وتصوم رمضان، وتحج البيت اِن استطعت اليه سبيلاً. قال :صدقت. فعجبناله يسأله ويصدقه. قال: أخبرنى عن الايمان، قال أن تؤمن بالله وملائكتة وكتبه ورسله واليوم الآخروبالقدر خيره وشره. قال: أخبرنى عن الاحسان، قال: أن تعبدالله كأنك تراه، فِان لم تراه فِانه يراك. قال أخبرنى عن الساعة، قال: ماالمسؤل عنها بأعلم من السائل. قال أخبرنى عن أمارتها، قال: ان تلدالامةُ ربَّتهَاوأن ترى الحفاةالعراةالعالةرعاء الشاء، يتطاولون فى البنيان قال: فمضى فلبثنامليا. قال: ياعمرأتدرون من السائل؟ قلنا: اللهورسوله أعلم، قال: هذا جبريل أتاكم يعلمكم أمردينكم. " (صحيح بخارى و صحيح مسلم)

అర్థం : హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజిఅల్లాహుఅన్హు) కధనం:

"ఒక సారి మేము దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సమక్షంలో కూర్చుని ఉన్నాము. ఇంతలో ఒక వ్యక్తి మా సమావేశంలోవచ్చాడు. అతని వస్త్రాలు తెల్లవిగాను, తలవెంట్రుకలు దట్టంగాఉండి మిక్కిలి నల్లవిగాను ఉన్నాయి. అతనిపై ప్రయాణపు అలసట, ఆనవాళ్ళు కనబడట్లేదు. పైగా మాలో ఎవరు అతన్ని ఎరుగరూ కూడ. అతనికి తెలిసిన వారు లేరు కూడ. అతను నేరుగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి ఆయన మోకాళ్ళకు తన మోకాళ్ళు ఆనించి, చేతులు తొడలపై పెట్టుకుని సవినయంగా (మర్యాదస్థితిలో) కూర్చున్నాడు. తరువాత ఇలా ప్రశ్నించసాగాడు: ఓ ముహమ్మద్..! (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇస్లాం గురించి వివరించండి. దానికి దైవ ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు: **"ఇస్లాం అంటే అల్లాహ్ తప్ప మరేఆరాధ్య దేవుడు లేడని, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇస్తూ, 'నమాజు' స్థాపించాలి. ధర్మదానం చేయాలి(జకాత్ చెల్లించాలి). పవిత్ర రమజాన్ మాసంలో ఉపవాసాలను పాటించాలి. సిరి, సంపదలు కల్గివుంన్నప్పుడు పవిత్ర ' కాబా' (అల్లాహ్ గృహాన్ని) దర్శించాలి".** ఇది విన్న ఆ వ్యక్తి అవును మీరు చెప్పింది నిజమే.. అన్నాడు. అతని జవాబుకు మేము ఆశ్చర్యపోయాము. తనే ప్రశ్నిస్తునాడు, తనే నిజమంటున్నాడు. ఆ వ్యక్తి మళ్ళీ ప్రశ్నించాడు: 'ఈమాన్' గురించి తెల్పండి. దానికి దైవ ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు. **"అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, ప్రళయ దినాన్ని మరియు విధిరాత (మంచి, చెడు)ను**

**విశ్వసించాలి.**

ఇది విన్న ఆ వ్యక్తి మళ్ళీ ఇలా ప్రశ్నించాడు: 'ఇహ్సాన్' గురించి తెల్పండి. దానికి దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు: **"నీవు మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను చూస్తున్నటు ఆరాధించు.. నీవు చూడక పోయిన ఆయన నిన్ను గమనిస్తున్నాడని గ్రహించు".** అనంతరం మళ్ళీ ప్రశ్నించాడావ్యక్తి: మరి ప్రళయం ఎప్పుడోస్తుందో తెల్పండి. దైవ ప్రవక్త (స) " ప్రళయం ఎప్పుడోస్తుందో ప్రశ్నించదగిన వానికంటే ప్రశ్నించే వాడికే బాగా తెలుసు" అని అన్నారు. ఆ వ్యక్తి మరల ప్రశ్నించాడు: అయితే దాని చిహ్నాలను చెప్పండి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు.**"బానిసరాలు తమ యజమానిని కంటారు. చెప్పులు, వస్త్రాలు లేని మెకల కాపర్లు పెద్ద పెద్ద భవనాలు నిర్మించడంలో గర్వపడతారు".**

హజ్రత్ ఉమర్(రజి అల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఈ సంభాషణ తరువాత ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. మేము కొద్దిసేపు మౌనంగా వున్నాము. అంతలోనే దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు. ఓ ఉమర్..! (రజి అల్లాహు అన్హు) ఆ ప్రశ్నికుడేవరో తెలుసా..? అన్నారు. అల్లాహ్, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు అన్నాం. అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) " **ఆయన 'జిబ్రయీల్' (దైవదూత). ఆయన మీ వద్దకు ధార్మిక విద్యను నేర్పటానికి వచ్చారు"** అని వివరించారు. (బుఖారి, ముస్లిం).

రెండవ సూత్రం :

# దైవప్రవక్త (స.అ.సం) గురించి అవగాహన

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పేరు **ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన తండ్రి పేరు **అబ్దుల్లాహ్.**

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కుటుంబానికి సంబంధించి తాత ముత్తాతల మహా వృక్షము ఇలా ఉంది:

**ముహమ్మద్-బిన్ అబ్దుల్లాహ్-బిన్ అబ్దుల్ ముత్తలిబ్-బిన్ హాషిం.**

'హాషిం' వంశం పరువు, ప్రతిష్ఠ పేరు ప్రఖ్యాతలకు నిలయం. ఇది ఖురైష్ వంశానికి చెందింది. ఖురైష్ అరేబియా వాసుల్లోని ఒక తెగ. అరేబియులు(అరబ్బులు) ప్రవక్త ఇస్మాయిల్ బిన్ ఇబ్రాహీం(అలైహిస్సలాం) సంతానం.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహివసల్లం) పూర్తి జీవిత కాలం 63సంవత్సరాలు. అందులో 40సంవత్సరాలు దైవ వాణి అవతరించక ముందువి. దైవ వాణి అవతరించి దైవ సందేశహరులుగా 23సంవత్సరాలు జీవించారు. ఆయన పవిత్ర మక్కా నగరంలో జన్మించారు. ఆయన పై తొలి దైవ వాణిలో ఈ వాక్యాలు అవతరింపబడ్డాయి.

﴿اِقْرَأْ بِاسْمِ رَبِّکَ الَّذِی خَلَقَ﴾(سورة العلق: ١)

**అర్థం:- " (సర్వాన్ని) సృష్టించిన నీ ప్రభువు పేరును స్మరించి పఠించు".**

(అల్ అలఖ్ 96:1)

(వాటి ద్వార దైవప్రవక్తగా నియమితులయ్యారు.)

రెండో సారి దైవ వాణిలో అవతరించిన వాక్యాలు (ఆయతులు):

﴿يَاأَيُّهَا الْمُدَّثِّرُ.قُمْ فَأَنْذِر(سورة المدثر: ١-٢)

అర్థం : " ఓ దుప్పటి కప్పుకొని నిద్రించేవాడా..! మేలుకో (నిలబడు). (ప్రజలను) హెచ్చరించు.". (అల్ ముద్దస్సిర్74:1-7)

ఈ వాక్యాల ద్వార దైవసందేశహరులుగా నియమితులయ్యారు. ప్రజలకు షిర్క్(బహుదైవారాధన) గురించి వారించి, హెచ్చరించి, తౌహీద్ (ఏకదైవారాధన) వైపునకు పిలవటానికి, అల్లాహ్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రవక్తగా ఎన్నుకున్నాడు. దీని గురించి అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

﴿يَاأَيُّهَا الْمُدَّثِّرُ.قُمْ فَأَنْذِرْ.وَرَبَّكَ فَكَبِّرْ.وَثِيَابَكَ فَطَهِّرْ.وَالرُّجْزَ فَاهْجُرْ.
وَلاتَمْنُنْ تَسْتَكْثِرُ.وَلِرَبِّكَ فَاصْبِرْ﴾(سورة المدثر: ١-٢-٧)

అర్థం : " ఓ దుప్పటి కప్పుకొని నిద్రించేవాడా..! మేలుకో (నిలబడు). (ప్రజలను) హెచ్చరించు. నీ ప్రభువుగొప్పతనాన్ని చాటిచెప్పు. నీ వస్త్రాలను పరిశుభ్రముగా ఉంచుకో. చెడు నుండి దూరంగా ఉండు. ఎక్కువ పొందాలనే అత్యాశతో ఉపకారము చేయకు. నీ ప్రభువుకై సహనం వహించు". (అల్ ముద్దస్సిర్74:1-7)

*దైవ వాణిలోని పదాల వివరణ:-*

2. قُمْ فَأَنْذِرْ. మీరు ప్రజలను ' షిర్క్' (బహుదైవారాధన) గురించి హెచ్చరించి భయపెట్టండి. అల్లాహ్ ఏకత్వం వైపునకు పిలవండి.

3. وَرَبَّكَ فَكَبِّرْ. అల్లాహ్ ఏకత్వం తోపాటు అతని గొప్పతనాన్ని చాటి చెప్పండి.

4. وَثِيَابَكَ فَطَهِّرْ. తమ కర్మలను షిర్క్ (బహుదైవారాధన) తో కల్పితం

చేయకుండా శుభ్రముగా ఉంచండి.

5. وَالرُّجْزَ అంటే విగ్రహాలు.

6 فَاهْجُرْ. అంటే దానిని విడనాడుట.

**వివరణ:**

విషయం ఏమనగా ఇంత కాలం మీరు ఎలాగైతే దానికి దూరంగా ఉన్నారో, అలాగే దాన్ని తయారు చేసి పూజించే వారితో కూడా దూరంగా ఉండండి. వారితో తమకు ఎటువంటి సంబంధములేదని చాటి(విజ్ఞప్తి చేయండి) చెప్పండి.

ఈ ఒక్క అంశాన్నే మాటనే కేంద్రీకరించి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) 10సంవత్సరాలు అంకితం చేశారు. ప్రజలను 'తౌహీద్' (ఏకత్వం) వైపునకు పిలుస్తూవున్నారు. 10సంవత్సరాల తర్వాత ఆయన (స) కు గగనయాత్ర (మేరాజ్) చేయించబడింది. ఆ శుభ సందర్భములో ఆయనపై అయిదు పూటల నమాజ్ విధిగా నిర్ణయించబడింది.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) 3సంవత్సరాల వరకు పవిత్ర మక్కా నగరంలో నమాజు చేస్తూవున్నారు. ఆ తర్వాత పవిత్ర మదీనా వైపు వలస చేయమని ఆజ్ఞా పించటం జరిగింది.

## హిజ్రత్:(వలసత్వం)

వలసచేయుట. అంటే షిర్క్ (బహుదైవరాధన)జరిగే ప్రదేశము నుండి ఇస్లాం ప్రకారం ఆచరణ చేయగలిగే ప్రదేశమునకు వలసపోవుటఅని అర్థం. (బహుదైవారాధకుల ప్రదేశంలో ఏకదైవరాధన (అల్లాహ్ ఆరాధన) పట్ల కష్టాలు ఎదురై, సమస్యలు ముదిరినప్పుడు ఆ ప్రదేశం నుండి కేవలం ధార్మికత కోసమే

వలస చేయాలి) ఈవిధముగా వలసచేయుట, ప్రదేశాలు మారుట ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఉమ్మత్(జాతి) పై విధిగా పరిగణించబడింది. ఇది ప్రళయం వరకు సాగే విధి. దీని గురించి పవిత్ర గ్రంథం ఖుర్‌ఆన్‌లో ఇలా ప్రస్తావించబడింది:

﴿إِنَّ الَّذِينَ تَوَفَّاهُمُ الْمَلائِكَةُ ظَالِمِى أَنفُسِهِمْ قَالُوا فِيمَ كُنتُمْ قَالُوا كُنَّا مُسْتَضْعَفِينَ فِى الأَرْضِ قَالُوا أَلَمْ تَكُنْ أَرْضُ اللهِ وَاسِعَةً فَتُهَاجِرُوا فِيهَا فَأُولَٰئِكَ مَأْوَاهُمْ جَهَنَّمُ وَسَاءَتْ مَصِيرًا. إِلَّا الْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَاءِ وَالْوِلْدَانِ لَا يَسْتَطِيعُونَ حِيلَةً وَلَا يَهْتَدُونَ سَبِيلاً. فَأُولَٰئِكَ عَسَى اللهُ أَنْ يَعْفُوَ عَنْهُمْ وَكَانَ اللهُ عَفُوًّا غَفُورًا﴾

(سورة النساء: ٩٧-٩٩)

అర్థం : "(ఎవరైతే) తమ ఆత్మలపై అన్యాయం చేసుకుంటు ఉండేవారో, వారి ఆత్మలను దైవదూతలు (తమ)ఆధీనంలో తీసుకున్నప్పుడు(వారిని ప్రశ్నిస్తారు) మీరు ఈ స్థితిలో వున్నారేమిటని? (దానికి వారు బదులు పలుకులో) మేము భూమి పై బలహీనులుగా వున్నాము.దైవ దూతలు అంటారు.అల్లాహ్ యొక్క భూమి విశాలముగా లేదా? మీరు అందులో వలసచేయటానికి? వీరే అవ్యక్తులు! వీరి నివాసమే నరకము. అది మహా చెడ్డనివాసం. కాని నిజంగా అవస్థలో పడివున్న ఆ పురుషులు, స్త్రీలు, చిన్నారులు వలస పోవుటకు ఎటువంటి దారి పొందనప్పుడు,అల్లాహ్ వారిని క్షమించే అవకాశం ఉంది.అల్లాహ్ ఎక్కువగా క్షమించేవాడు. మన్నించేవాడు".

(అన్నిసా 04:97-99)

అల్లాహ్ మరొచోట అల్లాహ్ పేర్కుంటున్నాడు:

﴿يَاعِبَادِىَ الَّذِينَ آمَنُوا إِنَّ أَرْضِى وَاسِعَةٌ فَإِيَّاىَ فَاعْبُدُونِ﴾ (سورة العنكبوت: ٥٦)

అర్థం : "ఓ విశ్వసించిన నా దాసుల్లారా..! నాభూమి విశాలముగా ఉంది. (కనుక) మీరు కేవలం నన్నే ఆరాధించండి". (అన్కబూత్ 29:56)

ఇమాం బగ్వీ (రహ్మతుల్లాహి అలైహి) ఈ ఆయత్ అవతరణ సందర్భము గురించి ఇలా పేర్కొన్నారు:

**ఈ ఆయతు ఎవరైతే వలసచేయకుండా మక్కా ప్రదేశములో ఉన్నారో, ఆముస్లింల గురించి అవతరింపబడింది. అల్లాహ్ వారిని ఈమాన్ (విశ్వాస లక్షణం) తో పిలిచాడు.**

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక హదీసులో ఇలా ప్రస్తావించారు:

"لاتنقطع الهجرة حتى تنقطع التوبة ولا تنقطع التوبة حتى تطلع الشمس من مغربها"

అర్థం : " తౌబా' తలుపులు మూయబడే వరకు 'హిజ్రత్' వలసత్వం ఆగదు. మరి 'తౌబా' తలుపులు మూయబడాలంటే సూర్యుడు పడమర నుండి ఉదయించాలి. (ప్రళయ దినమే సూర్యుడు పడమర నుండి ఉదయిస్తాడు).

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనాలో స్థిరపడిన తర్వాత మిగితా ఇస్లాం ధర్మోపదేశాలు ఇవ్వబడ్డాయి.

ఉదా : జకాత్ (ధర్మదానం), రోజా(ఉపవాసం), హజ్ (పవిత్ర మక్కా యాత్ర), అజాన్(నమాజు కొరకు పిలుపు), జిహాద్ (ధార్మిక అంతులేే కృషి) 'అమర్ బిల్ మారూఫ్, నహి అనిల్ మున్కర్'(మంచిని పెంచుట, చెడును త్రుంచుట) మొదలైనవి.

పై ఆదేశాలపై ప్రవక్త (స) 10 సంవత్సరాలు జీవించి, తర్వాత మరణించారు. కాని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ధర్మం ప్రళయం వరకూ ఉంటుంది. దీనిని అల్లాహ్యే ప్రళయం వరకు రక్షిస్తాడు.

**ఇస్లాం ధర్మం**

## ప్రవక్త (స.అ.సం) శాసన సారాంశం

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పై అవతరింపబడిన ఈ ధర్మం ఎంతో సంక్షిప్తమైనది, ఉత్తమమైనది. ప్రజలకు ఆ మంచి కార్యము అందలేదు అని చెప్పటానికి మంచిలోని ఏభాగము మిగలలేదు. మంచికార్యాలలో అమితముగా మార్గదర్శకత్వం వహించిన కార్యం 'తౌహీద్' (అల్లాహ్ ఏకత్వం) మరియు అల్లాహ్ మెచ్చుకునే ప్రతి మంచి కార్యంకూడ. ఈ పుణ్యకార్యాలు అల్లాహ్ ఇష్టాన్ని పొందుటకు మూలమైనవి. చెడు లో అతి ఎక్కువగా హెచ్చరించిన కార్యం 'షిర్క్' (అల్లాహ్ తో సాటి కల్పించడం, బహుదైవారాధన). మరి అల్లాహ్ ఇష్టపడనికార్యాలతో కూడ హెచ్చరించారు.

ప్రవక్త (సల్లల్లాహుఅలైహివసల్లం)ను అల్లాహ్ సర్వమానవాళి కొరకు దైవ సందేశహరులుగా పంపాడు. మానవులు జిన్నాతులు ఆయనకు విధేయత చూపాలని విధిగా నిర్ణయించాడు.

పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُمْ جَمِيعًا﴾ (سورة الاعراف: ١٥٨)

అర్థం: **"ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహివసల్లం) మీరుచెప్పండి. ఓ ప్రజలారా! నేను మీ అందరి కొరకు అల్లాహ్ వైపు నుండి దైవ సందేశహరుణ్ణి.**

(అల్ ఆరాఫ్ 7:158)

అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) పై ఇస్లాం ధర్మాన్ని పరిపూర్ణం చేశాడు. ఇహ, పరలోకాలకు సంబంధించిన అన్ని విషయాల పరిష్కారాల్ని

పెట్టాడు. ఎటువంటి లోపం మిగలలేదు. ఇందుకు దైవగ్రంధము పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా తెలుపబడింది:

﴿اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ وَاَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِىْ وَرَضِيْتُ لَكُمُ الْاِسْلَامَ دِيْنًا﴾
(سورۃالمائدۃ:٣)

అర్థం : "ఈ రోజు నేను (అల్లాహ్)మీ ధర్మాన్ని మీకోసం పరి పూర్ణం చేశాను,మరి నా అనుగ్రహాన్ని మీపై పూర్తిచేశాను, ఇస్లాం మీ ధర్మంగా అంగీకరించాను". (అల్ మాయిదా 05:3)

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈలోకం నుండి పయనించారు (మరణించారు) అని చెప్పటానికి దైవగ్రంధము పవిత్ర ఖుర్ఆన్ లోని ఈ ఆధారం:

﴿اِنَّكَ مَيِّتٌ وَّاِنَّهُمْ مَيِّتُوْنَ. ثُمَّ اِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ عِنْدَ رَبِّكُمْ تَخْتَصِمُوْنَ﴾
(سورۃالزمر: ٣٠-٣١)

అర్థం : "ప్రవక్తా..! మీరూ మరణించే వారే, మరియు వారు కూడ మరణించే వారే. చివరికి మీరందరు ప్రళయంలో మీ ప్రభువు ముందు తమ తమ 'పేషీ' (హాజరు ఇవ్వవలసి ఉన్నది) చేయవలసియుంటుంది.
(అజ్జుమర్ 39:30-31)

ప్రజలందరూ మరణించిన తర్వాత తమకార్యకలాపాల ఫలితాలను పొందటానికి లేపబడతారు, దీని గురించి పవిత్ర గ్రంథం ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా ప్రస్తావిస్తున్నాడు:

﴿منهاخلقناكم وفيهانعيدكم ومنهانخرجكم تارةاخرى﴾(سورۃطه: ٥٥)

అర్థం : "ఇదే భూమి నుండి మేము మిమ్మల్ని సృష్టించాము, మరియు ఇందులోకే తీసుకు వెళ్తాము, దీని నుండే మిమ్మల్ని మరల వెలికి-

తీస్తాము. (మరోసారి సృష్టిస్తాము)". (తాహా 20:55)

మరణాంతర జీవితం గురించి మరోచోట ఇలాపేర్కొన్నాడు:

﴿وَ اللّٰهُ اَنۡبَتَكُمۡ مِنَ الۡاَرۡضِ نَبَاتًا .ثُمَّ يُعِيۡدُ كُمۡ فِيۡهَا وَيُخۡرِ جُكُمۡ اِخۡرَاجًا﴾ (سورۃنوح:۱۷-۱۸)

అర్థం : "అల్లాహ్ మిమ్మల్ని ప్రత్యేకించి భూమి నుండి సృష్టించాడు, మరల ఆయన అదే భూమిలోకి తీసుకువెళ్తాడు. (ప్రళయంనాడు అదే భూమి నుండి) మిమ్మల్ని ఒక్కసారిగా లేవతీస్తాడు". (సూరె నూహ్ 71:17-18)

మలి విడత సృష్టించిన తర్వాత అందరితో లెక్క తీసుకుంటాడు. వారి పాప పుణ్యకర్మల ప్రకారం ప్రతిఫలాన్ని అందజేస్తాడు. అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా సెలవిస్తున్నాడు:

﴿وَلِلّٰهِ مَافِى السَّمٰوٰتِ وَمَافِى الۡاَرۡضِ لِيَجۡزِىَ الَّذِيۡنَ اَسَاۤءُوۡا بِمَا عَمِلُوۡا وَيَجۡزِىَ الَّذِيۡنَ اَحۡسَنُوۡا بِالۡحُسۡنٰى﴾ (سورۃالنجم:۳۱)

అర్థం : "భూమ్యాకాశాల్లో ఉన్న ప్రతిదానికి అల్లాహ్‌యే అధిపతి. (ఎందుకంటే) పాపకార్యాలు చేసిన వారికి వారి కర్మఫలాన్ని ఇచ్చేందుకునూ, మరి పుణ్యవంతులకు మంచి ఫలితాన్ని ప్రసాదించేందుకునూ".

(అన్నజ్మ్54:31)

ఎవరైన మరణాంతర జీవితాన్ని నిరాకరిస్తే అతను అవిశ్వాసి, అతని గురించి దైవగ్రంథము ఇలా ప్రస్తావిస్తుంది:

﴿زَعَمَ الَّذِيۡنَ كَفَرُوۡۤا اَنۡ لَّنۡ يُّبۡعَثُوۡا قُلۡ بَلٰى وَرَبِّىۡ لَتُبۡعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلۡتُمۡ وَذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيۡرٌ﴾ (سورۃالتغابن:۷)

**అర్థం : "అవిశ్వాసులు ఎంతో పట్టింపుతో అంటున్నారు వారు మరణాంతరం ఖచ్చితంగా లేపబడరు, (మీరు)వారితొ అనండి కాదు. నా ప్రభువు ప్రమాణంగా మీరు తప్పకుండా లేపబడతారు. మరి తప్పకుండా మీకు మీరు (ప్రపంచములో) చేసిన కర్మలను చూపించబడుతాయి. ఇలా చేయటం అల్లాహ్‌కి ఎంతో సులువైనది".** (అత్తఘాబున్ 64:7)

అల్లాహ్ ప్రవక్తలందరికి 'స్వర్గపు' శుభవార్త ఇచ్చేవారుగా, 'నరకము' నుండి హెచ్చరించేవారుగా చేసి పంపాడు:

﴿رُسُلاً مُّبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَى اللهِ حُجَّةٌ بَعْدَالرُّسُلِ﴾

(سورة النساء: ١٦٥)

**అర్థం : "ప్రవక్తలందరిని శుభవార్త ఇచ్చేవారుగా, హెచ్చరించే వారుగా చేసి పంపించడం జరిగింది. ఎందుకంటే వారిని పంపించిన పిదప ప్రజలవద్ద అల్లాహ్‌కు ప్రతికూలంగా ఏ సాకు మిగలకూడదని".** (అనిస్సా 4:165)

ప్రవక్తల్లో తొలి ప్రవక్త హజ్రత్ 'నూహ్' (అలైహిస్సలాం) చివరి ప్రవక్త హజ్రత్ 'ముహమ్మద్' (సల్లల్లాహు అలైహి వసల్లం). ఆయనే అంతిమ ప్రవక్త. ప్రవక్త 'నూహ్' (అలైహిస్సలాం) కంటే ముందు ఏ ప్రవక్త లేరు. అల్లాహ్ దీని గురించి ఇలా ప్రస్తావిస్తున్నాడు:

﴿اِنَّا اَوْحَيْنَا اِلَيْکَ کَمَا اَوْحَيْنَا اِلٰى نُوْحٍ وَّالنَّبِيّٖنَ مِنْۢ بَعْدِهٖ﴾(سورة النساء: ١٦٣)

**అర్థం : ఓ ప్రవక్తా! మేము మీవైపు అలాగే దైవవాణి పంపాము, ఎలాగైతే నూహ్ వైపు మరియు వారి తర్వాత ప్రవక్తలవైపు పంపామో.**

(అన్నిస్సా4:163)

'నూహ్' (అలైహిస్సలాం) మొదలుకొని ప్రవక్త 'ముహమ్మద్' (సల్లల్లాహు అలైహి వసల్లం) వరకు ప్రతి జాతిలోను మేము సందేశహరులను పంపాము. (వారు) తమ జాతి వారికి అల్లాహ్‌నే ఆరాధించమని, 'తాఘూత్'ను పూజించవద్దని చెప్తూవచ్చేవారు.

అందుకు దైవగ్రంథము పవిత్ర ఖుర్ఆన్ లో ఆధారం:

﴿وَلَقَدْبَعَثْنَافِى كُلِّ اُمَّةٍرَّسُولاً أَنِ اعْبُدُوااللّٰهَ وَاجْتَنِبُواالطَّاغُوتَ﴾(سورةالنحل:٣٦)

**అర్థం :** **"మేము ప్రతి జాతిలోనూ ఒక సందేశహరుణ్ణి పంపాము, అతని ద్వారా అందరిని హెచ్చరించాము, అల్లాహ్‌నే ఆరాధించండి. "తాఘూత్" నుండి దూరంగా వుండండి.** (అన్నహ్ల్ 16:36)

అల్లాహ్ తన దాసులందరి (జిన్నాతులు, మానవులు) పై విధిగా నిర్ణయించింది ఏమనగా వారు 'తాఘూత్'ను నిరాకరించి, తనను (అల్లాహ్) విశ్వసించి తీరాలి.

**ఇమాం ఇబ్నె ఖయ్యిం** (ర.హ) 'తాఘూత్' గురించి వివరిస్తూ ఇలా పెర్కొన్నారు:

**"అల్లాహ్ తప్ప మరి దేనిని ఆరాధించినా, లేక అనుసరించినా (అనుసరించే విధానంలో అల్లాహ్ అవిధేయతను కల్గివుంటే), మరి 'హలాల్-హరామ్' విషయాలలో మరొకరికి విధేయత చూపినా, అతడు దైవదాసుల పరిధిని దాటిన వాడవుతాడు. అదే (సమయం) లో వాడు 'తాఘూత్'ను అనుస-రించిన వాడవుతాడు.**

లెక్కకు మించిన 'తాఘూత్'లుఉన్నాయి. అందులో ప్రధమ స్థానంలో అయిదుగురున్నారు.

1. ఇబ్లీస్ లయీన్.
2. ఎవరైన వ్యక్తి తన పూజ జరుగుతున్నప్పుడు దానిని మెచ్చుకునేవాడు.
3. ప్రజలకు తనను పూజించమని ఆహ్వానించే వ్యక్తి.
4. నేను అగోచర విషయాల(జ్ఞానము కలవాడిని)ను ఎరుగుదును అనే వ్యక్తి.
5. అల్లాహ్ అవతరింపజేసిన ధర్మానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పేవాడు.

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ గ్రంధములో ఇలా సెలవిస్తున్నాడు:

﴿لاَ اِكْرَاهَ فِى الدِّيْنِ قَدْ تَّبَيَّنَ الرُّشْدُ مَنَ الْغَىِّ فَمَنْ يَّكْفُرْ بِالطَّاغُوْتِ وَيُؤْمِنْ بِاللهِ فَقَدِاسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقٰى لاَانْفِصَامَ لَهَا وَاللهُ سَمِيْعٌ عَلِيْمٌ﴾(سورة البقرة:٢٥٦)

అర్థం : "ధర్మం విషయములో ఎటువంటి బలవంతమూ,బలత్కారమూ లేదు. ఎందుకంటె రుజుమార్గము, వక్రమార్గము నుంచి స్పష్టమై వున్నది. ఇక నుండి ఎవరైన 'తాఘూత్' ను తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించిన వాడు, సుస్థిరమైన మరియు ఎన్నటికి విడిపోనటువంటి ఆశ్రయం పొందినట్లే. అల్లాహ్ సర్వమూ వినేవాడు, సమస్తమూ తెలిసినవాడు.

(అల్ బఖ్ర2:256)

ఇదే **'లాఇలాహ ఇల్లల్లాహ్'** (అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఆరాధ్య దేవుడు లేడు) కు అసలైన అర్థము, వివరణ.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ఉపదేశించారు.

"رَأسُ الأمرِ الإسْلاَمُ وَعَمُودُهُ الصَّلاةُ وَذِرْوَةُ سَنَامِهِ الجِهَادُ فِى سَبِيْلِ اللهِ"

(طبرانى كبير، صححه السيوطى فى جامع صغير وحسنه المناوى فى شرحه) والله اعلم

అర్థం :

"ఈ ధర్మానికి అసలు మూలం "ఇస్లాం" మరి దీనిని( పటిష్టంగా నిలబెట్టె బలమైన)స్థంభం నమాజ్. ఇందులో ఉన్నతమైన, ఉత్తమమైన స్థానం దైవ మార్గములో చేసే ధర్మ పోరాటం". (త్రిబాని కబీర్)

الحمد لله رب العالمين

وصلى الله على نبينا محمد وعلى آله واصحابه اجمعين

الأصول الثلاثة

త్రిసూత్రాలు

# మా ఇతర ప్రచురణలు
















**మర్కజ్ దారుల్‌బిర్**
అహ్మదీనగర్, పెడన,
ఎ.పి. - 521 366

Nida Graphics @ Ph: 7799400266